www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -294 బుధవారం 8 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## ప్రియాంకాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు..


2లో.

హైదరాబాద్ బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి

ప్రియాంకాగాంధీపై బీజేపీ ఎంపీ అనుచిత వ్యాఖ్యలు

బీజేపీ కార్యాలయంపై రాళ్లు రువ్విన కాంగ్రెస్ శ్రేణులు

బీజేపీ దళితమోర్చా కార్యకర్త తలకు గాయం

# కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత..!



కీలక అంశాలను ప్రస్తావించిన హైకోర్టు

హెచ్ఎండీఏ పరిధికి మించి డబ్బులు బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీలో తెలిపిన హైకోర్టు

కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలన్న హైకోర్టు

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఆర్డర్ కాపీ సిద్ధమైంది. ఈ ఆర్డర్ కాపీలో జడ్జి లక్ష్మణ్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. హెచ్ఎండీఏ పరిధికి మించి డబ్బులు బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీలో హైకోర్టు పేర్కొంది. కేబినెట్ ఆమోదం లేని లావాదేవీలపై విచారణ జరగాలని కోర్టు అభిప్రాయపడింది. అలాగే ఈ చెల్లింపుతో ఎవరు లబ్ధి పొందారో కూడా తెలియాలని ఆర్డర్ కాపీలో పేర్కొంది.కేటీఆర్ దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయని కోర్టు తెలిపింది. **మిగతాది 2లో...**

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ




ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందని రాజకీయ పార్టీల ఆరోపణలు

మీడియా ముందుకువచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్

ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని స్పష్టీకరణ

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ అని స్పష్టం చేశారు. ఈవీఎంలు అత్యంత భద్రతతో కూడినవని, ఈవీఎంలపై సందేహాలు అక్కర్లేదని పేర్కొన్నారు. మిగతా 2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు


2లో.

బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

మీడియా సమావేశంలో హరీష్ రావు

# ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటా

ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు

నా పునరాగమనం ఎదురుదెబ్బ కంటే బలంగా ఉంటోంది

క్వాష్ పిటిషన్ కొట్టివేత తరవాత ఎక్స్‌లో కెటిఆర్ఎస్ పోస్ట్

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఏసీబీ కేసుపై కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఎత్తివేయడంతో ఏ క్షణమైనా కేటీఆర్ అరెస్ట్ పక్కా అంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటామని అన్నారు. అబద్ధాలు తనను దెబ్బతీయలేవన్నారు. కుట్రలతో తన నోరు మూయించలేరని.. ఇవాల్టి అడ్డంకులే రేపటి విజయానికి సోపానాలు అని ట్వీట్ చేశారు.



# రైతు భరోసా పై స్పీడ్ పెంచండి

- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశం



హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
జనవరి 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేయనున్న రైతుభరోసా పథకానికి సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన విధంగా ఈ యాసంగి నుండి వ్యవసాయానికి అనువైన భూములన్నంటికి రైతుభరోసా వర్తింపచేసి, వ్యవసాయయోగ్యం కాని భూములను గుర్తించేందుకు సాంకేతికతను వాడుకోవాలన్నారు. మంత్రి వి విధ సాంకేతికత కంపెనీల ప్రతినిధులతో మా ట్లాడి వ్యవసాయ యోగ్యంకాని భూముల వర్గీకరణను, మండలాల వారిగా, గ్రామాల వారి గా భూముల విస్తీర్ణాలు, సర్వే నెంబర్లవారిగా సమర్పించడానికి వారి వద్దగల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కూడా రెవి న్యూ, వ్యవసాయశాఖ వారి సేవలు వినియోగించుకుని, గ్రామాల వారిగా సర్వే చేసి అట్టి భూములను నిర్ధారణ చేయాలని నిర్ణయించిన ట్లు తెలిపారు. వ్యవసాయ, అనుబంధరంగా ల బడ్జెట్ ప్రతిపాదనలు పథకాల పురోగతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా మంత్రి ఈ సంవత్స రం ఇప్పటిదాకా అమలు చేసిన పథకాల వివరాలు, రానున్న 3 నెలల ప్రణాళిక, వచ్చే ఆర్థిక సంవత్సరం కోసం ప్రతిపాదించిన పథకాలు, కేంద్ర ప్రభుత్వ వాటా గురించి వ్యవసాయ శా ఖ సంచాలకులు గోపి, ఉధ్యానశాఖ సంచాలకులు యాస్మిన్ బాషా, మార్కెటింగ్, కోఆపరేటివ్ సంచాలకులు ఉదయ్ కుమార్ వివరించారు

చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల &
వాలిబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో
5వ రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ - 2025
Open to all volleyball tournament
మజీద్ మామిడిపల్లి యూత్ వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలిబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలిబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

తేది: 18 మరియు 19 జనవరి 2025

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటి బహుమతి 50,000/- | మొదటి బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానిక ఆడాలి అధార్‌కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలిబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చేయగలరు.





ఆర్గనైజర్స్
ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155
షఫీ 9948631724, వినయ్ 6303992124
రవి 9542208552

## కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు

- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి


2లో.

## భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్



దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్

అంతగా డబ్బులుఎక్కడి నుంచి వచ్చాయో తేలాలి

కెటిఆర్‌లో కొత్త సంవత్సరం స్పిరిట్ పెరిగింది

సిరిసిల్లలో 2వేల ఎకరాల భూమి హాంఫట్

మంత్రి పొంగులేటి వ్యంగ్య వ్యాఖ్యలు

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి: దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. **మిగతాది 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు

**బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు**

**ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపుతూనే ఉంటాం**

**హైదరాబాద్ బ్రాండ్ కోసం కెటిఆర్ కష్టపడ్డారు**

**ఈ- ఫార్ములాలో విచారణ చేయమని మాత్రమే హైకోర్టు ఆదేశం**

**మీడియా సమావేశంలో హరీష్ రావు వివరణ**



హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
: కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు దుయ్యబట్టారు. ఇలాంటి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తాము భయపడేది లేదన్నారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతోని, అక్రమ కేసులతో, అరెస్టులతో తన ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోని.. తమను మానసికంగా బలహీన పరుస్తున్నానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. కానీ కాని తాము మరింత బలంగా పోరాడుతాము తప్ప, మీ అక్రమాలపై, ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నించడం మాత్రం ఆపేది లేదని చెప్పారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా కేటీఆర్‌పై అక్రమ కేసు నమోదుచేసిందని రాష్ట్ర ప్రజలకు తెలుసున్నారు. రైతుబంధు విషయంలో వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టి, యాసంగి పంటకు కూడా రూ.15 వేలు కాకుండా రూ.6 వేలు మాత్రమే ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని చెప్పారు. ఏడాది పాలన తర్వాత అన్ని సర్వే రిపోర్టుల్లో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రేవంత్ ఫెయిల్యూర్ సీఎం అని తేలింది. దీంతో కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి, ప్రజల దృష్టిని మరల్చాలని రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. రేవంత్ రెడ్డి అరెస్టయి జైల్లో పడడానికి ఈ కేసుకి పొంతనలేదు. రేవంత్ రెడ్డి డబ్బుల కట్టలతో కెమెరాల ముందు దొరికి జైలుకు పోయాడు. కేటీఆర్ మాత్రం తెలంగాణ కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఈమేజి కోసం ఫార్ములా ఈ రేస్ తీసుకువచ్చాడు. రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం కేటీఆర్ అక్రమ కేసుకి పోల్చడం అంటే మోకాలికి.. బోడి గుండుకి ముడి వేయడమే. ఎన్ని రకాల కేసులు పెట్టిన మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడంపై వెనక్కి వెళ్లం. ఎన్ని కేసులు పెట్టినా నువ్వు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేదాకా నీ వెంట పడతాం. అక్రమ కేసులతోనూ, అరెస్టులతోనూ మమ్మల్ని బలహీనపరచాలన్న రేవంత్ రెడ్డి కుట్ర చెల్లదు. ఎన్ని రకాల కేసులు పెట్టినా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం అని హెచ్చరించారు. హైకోర్టులో ఇచ్చిన తీర్పు కేసులో అవినీతి జరిగిందని నిర్ధారించలేదు. కేసులో అవినీతి ఉందని శిక్ష వేసిన తీర్పు కాదు. ప్రభుత్వం అవినీతి జరిగింది అని చెప్పినప్పుడు.. విచారణ చేసుకోమని కోర్టు చెప్పింది. గతంలో కూడా కేటీఆర్ విచారణకు సిద్ధమని చెప్పారు. ఈ అంశంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలా అనే అంశంపై మా లీగల్ సెల్ నిర్ణయిస్తుంది. హైకోర్టు తీర్పు కాపీని పూర్తిగా చదివిన తర్వాత లీగల్ సెల్ సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడతాం. నిన్న ఏసీబీ దగ్గరికి కూడా విచారణ ఎదుర్కోవడానికి కేటీఆర్ వెళ్లారు. 9వ తేదీన కూడా ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు వెళ్తారు. నిన్న కూడా 45 నిమిషాలు ఆపినా కేటీఆర్ ఓపిగ్గా వేచి చూశారు. కచ్చితంగా విచారణను ఎదుర్కొంటాం అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచడం కోసమే కేటీఆర్ ఫార్ములా-ఈ ని హైదరాబాద్‌కి తెచ్చారు. ఇదే రేసును తమ రాష్ట్రాలకు నగరాలకు తీసుకురావడానికి అనేక రాష్ట్రాలు పోటీపడ్డాయి ఒక్క రూపాయి కూడా చేతులు మారినప్పుడు అవినీతి ఎట్లా జరుగుతుంది. రేవంత్ రెడ్డి తప్పిదాలను, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై ఈ కేసు పెట్టారు. అటేన్షన్ డైవర్షన్ కోసమే రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారు. రైతుబంధు ఎగగొట్టడం వల్ల ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత ఎదుర్కొంటున్నది. అన్ని సర్వే రిపోర్టులు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయి. అందుకే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అటేన్షన్ డైవర్షన్ కోసం రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. భవిష్యత్తులోనూ తమలాంటి నాయకులపై కేసులు పెడతారని మాకు తెలుసు. ఎన్నో పోరాటాలతోనే త్యాగాలతోని తెలంగాణ తెచ్చుకున్నాం. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్‌కు ముఖ్యం. రేవంత్ రెడ్‌ని కూడా ఫార్ములా-ఈ కంపెనీ ప్రతినిధి కలిసినా ఇప్పటిదాకా బయట పెట్టలేదు. రైతు భరోసాను తగ్గించి ప్రజలకు ఇస్తున్నందుకు.. వారి నుంచి వచ్చే వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికే ప్రభుత్వం ఈ కేసు పెట్టింది. ఇది కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమే. ఎన్ని రకాల కేసులు పెట్టినా, ఎన్ని కక్ష సాధింపు చర్యలకు పాల్పడినా తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షమే. కేటీఆర్‌పై పెట్టిన కేసులు కానీ, పార్టీ నేతలపై పెడుతున్న కేసులను కానీ పార్టీ ఎదుర్కొంటుంది. కేటీఆర్ కడిగిన ముత్యంల బయటకి వస్తారు. ఎలాంటి తప్పు చేయలేదన్న ధైర్యం ఉంది కాబట్టి విచారణకి వెళ్తాం. మాకు అధికారులపై, కోర్టులపై విశ్వాసం ఉంది. కానీ రేవంత్ రెడ్డి పైన లేదు.

కోర్టులో వచ్చిన తీర్పు పైన కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ విచారణ మాత్రమే చేయమని హైకోర్టు చెప్పింది. విచారణ ప్రారంభం కాకముందే తప్పు జరిగిందని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. కొంతమంది హైకోర్టు తీర్పును తప్పుడుగా వక్రీకరిస్తున్నరు. కేటీఆర్‌పై పెట్టిన కేసు తుఫేల్ కేసు. కోర్టుల్లో నిలబడదు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే చేస్కోనివ్వండి. కోర్టులోనే తేల్చుకుంటాం. అక్రమ అరెస్టులకు మేము భయపడే వాళ్లం కాదు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల పైన చిచ్చరపిడుగుల్లా పోరాడిన చరిత్ర మాది. గతంలో అరెస్టయి కేటీఆర్ వరంగల్ జైల్లో ఉన్నారు. గ్రీన్‌కోకి రూపాయి లబ్ది చేయనప్పుడు వారు ఎందుకు మాకు తిరిగి డబ్బులు ఇస్తారు. అదే గ్రీన్‌కో కంపెనీ ఫార్ములా-ఈ రేసు నిర్వహణలో భారీగా నష్టపోయింది ఇలాంటి పరిస్థితుల్లో వారి నుంచి డబ్బులు వచ్చాయనడం అర్ధరహితం' అని హరీశ్ రావు అన్నారు.

న్యాయస్థానాలపై మాకు గౌరవం ఉంది. విచారణకు సహకరిస్తాం. ఇప్పటికే విచారణ కోసం కేటీఆర్ ఏసీబీ కార్యాలయానికి కూడా వెళ్లారు. ఈ నెల 9న విచారణకు హాజరవుతారు. కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టి ప్రజల దృష్టి మరల్చారని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసాను రూ.15వేల నుంచి రూ.12వేలకు తగ్గించారు. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నందుకే ఆయనపై కేసులు పెడుతున్నారు. ఇంకా చాలా మంది నేతలపై రేవంత్ రెడ్డి కేసులు పెడుతారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలు, అక్రమ కేసులకు భయపడేది లేదు. అరెస్టులు మాకు కొత్త కాదు. దీనిపై న్యాయవాదుల సలహా మేరకు తదుపరి కార్యాచరణ చేపడుతాం. హైకోర్టు తీర్పు కాపీ పూర్తిగా పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. ఈ కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటికొస్తారు' అని హరీశ్ రావు వెల్లడించారు. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో రూపాయి అవినీతి కూడా జరగలేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటం చేయాలని కేటీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

**(మొదటి పేజీ తరువాయి)**
మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన ఆనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భుబారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

# కేటీఆర్ క్వాష్ పిటిషన్ కొట్టివేత..!

**(మొదటి పేజీ తరువాయి)**అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నట్లు చెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా నిధులు బదిలీ చేశారని ఆరోపణలు వచ్చాయని వెల్లడించింది. రాష్ట్ర ఖజానాకు నష్టం చేకూరినట్లు ఆరోపణలు ఉన్నట్లు వెల్లడించింది.ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలకు లబ్ధి చేకూర్చారని ఆరోపణలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. ఆరోపణల మేరకు పలు సెక్షన్ల కింద ఏసీబీ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసే అధికారాన్ని కోర్టు కొన్ని సందర్భాల్లోనే వాడాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది. దర్యాప్తు అన్యాయంగా ఉంటేనే కోర్టు తన అధికారాన్ని ఉపయోగించాలని వెల్లడించింది. పోలీసుల అధికారాలను హరించాలనుకోవడం లేదని కోర్టు పేర్కొంది. ఏసీబీ చేసిన ఆరోపణలపై తాము విచారణ చేయాలనుకోవడం లేదని వ్యాఖ్యానించింది.ప్రజాధనానికి మంత్రులు ట్రస్టీలుగా పనిచేయరని కేటీఆర్ తరపు న్యాయవాది తెలిపారు. అయితే కేటీఆర్ తరఫు న్యాయవాదితో హైకోర్టు విభేదించింది. ప్రజల ఆస్తులకు మంత్రి బాధ్యుడిగా ఉండాలని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా పలు కేసుల్లోని సుప్రీంకోర్టు ఉత్తర్వులను హైకోర్టు ఉదహరించింది. ఉత్తమ పాలన అందించే బాధ్యత మంత్రిపై ఉంటుందని పేర్కొంది.

## ఈవీఎం ట్యాంపరింగ్ జరుగుతోందనేది నిరాధార ఆరోపణ

**(మొదటి పేజీ తరువాయి)** ర్యాండమ్ గా వీవీ ప్యాట్ లలోని స్లిప్పులను లెక్కిస్తున్నామని, వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపులో ఇప్పటివరకు ఎక్కడా తేడా రాలేదని తెలిపారు. పోలింగ్ శాతం పెరుగుదలపైనా తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి ఎంతో పోలింగ్ శాతం నమోదైందో ఒకసారి ప్రకటిస్తున్నామని రాజీవ్ కుమార్ తెలిపారు. పోలింగ్ సమయం ముగిశాక... అప్పటికే క్యూలైన్లలో ఉన్నవారు ఓటేస్తున్నారని, కొన్ని చోట్ల రాత్రి 8 గంటల వరకు కూడా పోలింగ్ జరుగుతోందని వెల్లడించారు. అందువల్ల పోలింగ్ శాతంపై చివరి లెక్కలు ఆలస్యంగా వస్తున్నాయని వివరించారు. గత కొన్నేళ్లుగా ఎన్నికల్లో ఓడిపోయిన రాజకీయ పార్టీలు ఈవీఎంలను నిందిస్తుండడం తెలిసిందే. ఈవీఎంల ట్యాంపరింగ్ జరుగుతోందంటూ పలు పార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం పైవిధంగా స్పందించింది.

## ప్రియాంకాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు..

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి: :కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేశ్ బిదూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా మారుస్తామని ఆయన చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడుతోంది. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు దాడి చేశారు. రమేశ్ బిదూరి ఫొటోను చెప్పులతో కొడుతూ హంగామా చేశారు. రమేశ్ బిదూరి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బీజేపీ కార్యాలయం లోపల నుంచి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు కర్రలతో దాడి చేయగా... బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో బీజేపీ దళితమోర్చా కార్యకర్త తలకు గాయమయింది. ఈ క్రమంలో అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.


# రైతు భరోసా పై స్పీడ్ పెంచండి

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదో అధికారులు గమనించాలని, దానిని బట్టి రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు ఉన్న అధికారులు నిర్లిప్తత వీడి తదనుగుణంగా పనిచేయాలని హితవు పలికారు. ప్రజాప్రతినిధుల నుండి వచ్చే విజప్తులను పెండింగ్ లో పెట్టడం మంచి పద్ధతి కాదని, వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ అది వారి పరిధిలోనికి రాకపోయినా, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లేకపోయినా ఈ విషయాన్ని ప్రజాప్రతినిధికి తెలియ చేయాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు.
ముఖ్యంగా మార్కెటింగ్ లో మార్కెట్ కమిటీల పునర్విభజనకు వస్తున్న ప్రతిపాదనలు దీర్ఘకాలం పెండింగ్ లో పెట్టడంపై మార్కెటింగ్ కార్యాలయ ఉన్నతోద్యోగిపై అసహనం వ్యక్తం చేసి మూడు రోజుల్లో అన్ని విజప్తులను పరిశీలించి రిపోర్టు పంపించాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ఉదయ్ కుమార్‌ని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యత తెలుసుకుని పనిచేయాలని హితవు పలికారు. రైతులు, ప్రజా ప్రతినిధుల, మంత్రి నుండి వచ్చే విజ్ఞప్తులపై సత్వరమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. పరిష్కారంలో జాప్యంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ దాడిని ఖండించిన బిజెపి నేతలు

**తలచకుంటే గాంధీభవన్ పునాదులు ఉండవు- ఘాటుగా హెచ్చరించిన బండి, ఏలేటి.,ధర్మపురి**

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడిని బిజెపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేతలు ఈ దాడిని తీవ్రంగా తీసుకున్నారు. తాము తలచుకుంటే గాంధీభవన్ ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదా తెలియదా? అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దన్నారు. తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.
బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ.. బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నానన్నారు. బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులను పంపించి దాడులు చేశారని, కార్యకర్తల తలలు పగలగొట్టారని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వ ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ఏం చెప్పాలని అనుకుంటున్నారు.. ఏమిటి ఈ సంస్కృతి.. రాష్ట్రానికి హోంమంత్రి లేరు.. సీఎం ఏం చెప్పాలని అనుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పీసీసీ చీఫ్ దీనికి బాధ్యత వహించాలని, మహేష్ కుమార్ గౌడ్ వి చిల్లర చేష్టలు అని ఆయన ధ్వజమెత్తారు. దాడికి బాధ్యత వహించి మహేష్ కుమార్ గౌడ్ రాజీనామా చేయాలని, హోం మంత్రి సీఎం చేతుల్లో ఉంది ఆయన రాజీనామా చేస్తారా ? అని ఆయన దుయ్యబట్టారు. దీంతోపాటు.. ఫార్ములా ఈ రేసు కేసు గురించి మాట్లాడుతూ.. కేటీఆర్ అధికారుల ప్రమేయం ఉందని అంటున్నారని, అధికారులను కేటీఆర్ బెదిరించారన్నారు. కేటీఆర్ నిర్దోషి ఐతే నిలబడి ఎదుర్కోవాలని, వాస్తవాలను బయటపెట్టాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు మహేశ్వర్ రెడ్డి. ఈ పరిస్థితులపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు.



ఆయన మాట్లాడుతూ, 'బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి దురదృష్టకరమైన ఘటన. ఇది కాంగ్రెస్ పార్టీ అసహనాన్ని, బీఆర్ఎస్ తరహా విధానాలను ప్రతిబింబిస్తోంది. మేము కూడా ప్రతిగా ఇలానే ప్రవర్తిస్తే, మీ జాతీయ నాయకులు ఎక్కడికి దాక్కుంటారో' అని ప్రశ్నించారు. అదే సమయంలో, తెలంగాణలో అవినీతి విషయాలపై ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'కేటీఆర్ ఎంతకాలం తప్పించుకుని తిరుగుతారు? చంచల్‌గూడ జైలుకు వెళ్లాలా లేక తీహార్ జైలుకు వెళ్లాలా అనేది కేటీఆర్ నిర్ణయించుకోవాలి. కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడింది. ప్రజల డబ్బును దోచుకుని కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ కాలయాపన చేస్తున్నారు. బీజేపీ మాత్రం తెలంగాణలో త్వరలో అధికారంలోకి వస్తుంది,' అని ధర్మపురి భరోసా వ్యక్తం చేశారు. తెలంగాణలో పాలనపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలను విమర్శిస్తూ, బీజేపీ తన రాజకీయ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు.

# ఎన్జీవోస్ ఆధ్వర్యంలో 2025
# డైరీ-క్యాలెండర్ ఆవిష్కరణ..

ప్రజావినికిడి, (నాంపల్లి):
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్, హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ సిటీ – భాగ్యనగర్ ఎన్జీవోస్, మ్యాక్స్ లిమిటెడ్ 2025 డైరీ %డ% క్యాలెండర్‌ను ముఖ్య అతిథి గడ్డం ప్రసాద్ కుమార్,స్పీకర్, శాసనసభ,ఎం.డీ. షబ్బీర్ అలీ,ప్రభుత్వ సలహాదారు,ఎమ్మెల్సీ కోదండరాం,అద్దంకి దయాకర్,టీజీపీసీసీ అధికార ప్రతినిధి మారం జగదేశ్వర్, అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ప్రధాన కార్యదర్శి,టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్, తెలుగు లలితకళా తోరణంలో విశిష్ట అతిథులు మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యనిర్వాహక, ప్రాథమిక సభ్యులు, కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్,పదవీ విరమణ పొందిన ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిఎన్‌జిఓలు,సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లవేళలా ముందుండి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేస్తున్నారనికొనియాడారు.2024లో కొత్తగా 8826



జూనియర్ అసిస్టెంట్లు, 426 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు,1056 పారామెడికల్ సిబ్బందిని నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న కొంత మంది ఉద్యోగులను తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని,ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని,లైబ్రరీ, అగ్రికల్చర్ మార్కెటింగ్, ఎయిడెడ్ స్కూల్స్ %డ% కాలేజీల ఉద్యోగులకు 010 కింద జీతం అమలు చేయాలని, కాంట్రాక్ట్ %డ% ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, జీవో 317 సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని ప్రభుత్వానికి మనవి చేశారు.పోలీసు శాఖ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా,లలితకళా తోరణం సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## చిన్నారి వినితకు "కళా ప్రపుర్ణ" నంది అవార్డు..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
హైదరాబాద్ సుందరయ్య విజాన కేంద్రంలో భరత నాట్యం పోటీలను నిర్వహించారు.ఈ పోటీలో శ్రీ నాట్యాలయం గురువు శ్రీ వర్షా శిష్యురాలైన చిన్నారికి వరల్డ్ ఆర్ట్స్ టాలెంట్ బుక్ ఆఫ్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది. చిన్నారి కే.వెన్నలకు "కళా ప్రపూర్ణ' బిరుదుతో పాటు నంది అవార్డును అందజేశారు.దీంతో చిన్నారి గురువు శ్రీ వర్షా,వారి తల్లి దండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం..!

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,బోయిని ఆశ్రిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం రాత్రి వనస్థలిపురం దగ్గరి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. 30 మంది వృద్ధులకు అన్నదానం చేసినట్లు, ట్రస్ట్ ప్రతినిధులు,బి సి హెచ్ నరసింహుడు, చెన్నకేశవుల ప్రసాద్ తెలిపారు.తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ నగరం నందు,ఆయా వ్యక్తుల పుట్టినరోజులు,పెళ్లి రోజులు,లేదా జ్ఞాపకార్థం, వారు కోరుకున్న ప్రాంతంలో, సంబంధిత వ్యక్తుల పేరిట,తాము వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తపన ఉండి,పని వత్తిడుల వల్ల ముందుకు రాలెనటువంటి వారికి, తమ ట్రస్టు చేయూతనిస్తుందని, ఆసక్తి కలవారు తమను, 8522907804 – 9491304855 సెల్ నెంబర్ ల ద్వారా సంప్రదించవచ్చునని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత,వారి తల్లిదండ్రులుశివకుమారి, నరసింహుడు,అరుణ తదితరులు పాల్గొన్నారు.



# నేటి విద్యార్థులు రేపటి భావిపౌరులు..

**ఎవరు ఏమన్నా పట్టించుకునేది లేదు..**

**నాలక్ష్యాన్ని నేను చేరుకుంటా..**

**బంగారు తెలంగాణ అన్నారు కనీసం పాఠశాల,కళాశాలలో మురుగు దొడ్లు నిర్మాణం చేపట్టలేదు..**

**లెక్చరర్ లు పట్టు దలతో ఉన్నారు మీరు ఇష్టం తో చదివి ఉత్తమ ర్యాంకులు సాధించండి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఎంతో కష్టపడి చదివాను ప్రతిరోజు 6 కిలోమీటర్లు నడిచి ఉన్నత విద్యను అభ్యసించారు.ఇంటర్ చదివేటప్పుడు మధ్యాహ్నం భోజనం లేక బన్నుతిని పట్టుదలతో అభ్యసించాను కాబట్టే నేను నేడు ఈ స్థాయిలో ఉన్నాను ఈ మాటలు అన్నది ఎవరో కాదు మన ప్రియతమ నాయకుడు పిలిస్తే పలికే అన్న ఆపదలో నేనున్నాను అని అభయహస్తం ఇచ్చే నాయకుడే మన వీర్లపల్లి శంకరన్న రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 840 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి తను పడ్డ కష్టాలు విద్యార్థులు పడరాదని అర్థాకలితో విద్యార్థులు కష్టపడ వద్ద నే ఉద్దేశంతో




విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది.మీరు బాగా చదువుకొని మంచిర్యాంకులు సాధించి లెక్చరర్ లకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.
ఉపాధ్యాయులకు కుల మతాలు ఉండవని విద్యార్థులందరికీ ఒకే రకంగా బోదిస్తారని
మన స్వర్గీయ రాష్ట్ర పతి డా:అబ్దుల్ కలాం కడు పేదరికంలో విద్యను అభ్యసించడాని ఉన్నత స్థానాన్ని అదోరోహించారనిఅన్నారు.మికు బోధించే ఉపాధ్యాయులు కూడా కొందరు కింది స్తాయినుండే వచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మొగిలిగిద్ద గ్రామంలో సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలపూజ కార్యక్రమం..

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**అన్నదాన కార్యక్రమాని ఏర్పాటు చేసిన వీరేశం గుప్తా..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయంలో మండలపూజ కార్యక్రమని జరిపించారు. అన్నదాన కార్యక్రమాని ఏర్పాటు చేసిన వీరేశం గుప్త.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భక్కని నర్సిములు,మాజీ ఎంపీపీ రవిందర్ యాదవ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కొందుర్గు మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,ఫరుక్ నగర్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరేశం గుప్తా,పిఎసిఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గుప్తా,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవిందర్,వెంకటేష్ గుప్తా,మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ, వెంకటయ్య,గుట్ట రాజు,రాజు,మొగిలిగిద్ద బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయం శ్యామ ప్రసాద్ ముఖర్జీ భవనంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా..

**యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యా ట అశోక్ ఫైర్..**



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మంగళవారం రోజు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ప్యాటా అశోక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇదేనా మీ కాంగ్రెస్ పార్టీ సంస్కృతి రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త రౌడీ పాలన గుండాల పాలన తలపిస్తుంది రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని ప్రశ్నిస్తే మీ గుండాలను మా పార్టీ కార్యాలయం పైకి అన్న ప్రజలపైకి గుండాలను రౌడీలను పంపిస్తావా రేవంత్ రెడ్డి ఒకవేళ భారతీయ జనతా పార్టీ దాడి చేయాలని అనుకుంటే దేశంలో కాంగ్రెస్ పార్టీని కార్యాలయాలను భూస్థాపితం చేస్తారు కానీ మా పార్టీ ఆ సిద్ధాంతం మాకు నేర్పలేదు తెలంగాణలో అధికారంలో ఉండి పోలీసులను అధికారులను అడ్డుపెట్టుకొని దాడి చేయిస్తావా తస్మాత్ జాగ్రత్త రేవంత్ రెడ్డి ఈట్కా జవాబు పత్తర్ సే దేహీగే ఈరోజు పోలీసు వ్యవస్థలు రాష్ట్రంలో పూర్తిగా నిర్వీర్యంగా కనబడుతున్నాయని దుయపడ్డారు దాడి చేసినటువంటి దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి శ్రేణులకూ బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠంచెబుతామని హెచ్చరించారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా..

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మంగళవారం రోజు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు.రాష్ట్రంలో ప్రజాపాలన కాస్త ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ పాతాళంలోకి పాతేస్తారని హెచ్చరించారు.రేవంత్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం చెందిందని, దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు



## .బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి..


**మొద్దు లచ్చి రెడ్డి..**




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మంగళవారం రోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ ని జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు,రోడ్లు,పార్కు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

**ఆర్థిక సంక్షోభంలోను ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఆగని పథకాలు..**
**ఒకే రోజు 1.50 కోట్ల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గత పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులో ఉబీలో నెట్టి రాష్ట్రాన్ని దివాళా తీసారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మండిపడ్డారు. మంగళవారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేశం పేట్,కొందుర్గ్ మండలానికి సంబదించిన136 మందికి రూ. 1,36,15,776 ల కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అలాగే 30మంది లబ్దిదారులకు రూ. 13,93.500- ల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులనులబ్దిదారులకు చెక్కులను పంపిణి చేశారు.అర్హులైన ప్రతి లబ్దిదారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చాలా పథకాల్లో తమ రాజకీయ లబ్ది కొరకు అమలు చేశారాని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మండిపడ్డారు. ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నామని అన్నారు.ఒకే రోజు దాదాపు 1కోటి 50 లక్షల పై చిలుకు చెక్కులను అందిచడంచాలా సంతోషంగా ఉందన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని సభ ముఖంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు

**కొందుర్గు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించిన బీఆర్ఎస్ యువ నాయకుడు రవీందర్ యాదవ్**
**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయంతో జెర్సీల అందజేత..**




ప్రజావినికిడి,(కొందుర్గు): గ్రామీణ క్రీడాకారులకే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ యువనాయకుడు రవీందర్ యాదవ్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో కొందుర్గు ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రీడాకారుల జెర్సీలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలకు ప్రాధాన్యత పెరుగుతుందని, నేటి తరం యువత క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని కోరారు. క్రీడల పోటీలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. గత కొన్నాళ్లుగా ప్రతి యేటా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆదర్శనీయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ ఎంపీటీసీ గోపాల్ పీఏ సీఎస్ డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్ బీఆర్ఎస్ యూత్ వింగ్ కంది రాఘవేందర్ గౌడ్, చీపిరి సాయి యాదవ్, గుడ్డు యాదవ్, కాట్న ఆంజనేయులు, దుమ్మని నవీన్, సాయి,సచిన్, ఆర్గనైజింగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కేశంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,షాద్ నగర్ సి.హెచ్.సి ఆసుపత్రికి**

# అదనపు నిధులు మంజూరు చేయండి..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గంలోని 30 పడకల కేశంపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి అలాగే షాద్ నగర్ పట్టణంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రికి అదనపు నిధులు మంజూరు చేయగలరని అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నరసింహ ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. కేశం పేట్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రికి అదనంగా 22.80 లక్షల రూపాయలు కేటాయిస్తే ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు. అలాగే షాద్ నగర్ లో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ ఆసుపత్రికి అదనంగా 5.31 కోట్ల రూపాయలు కేటాయిస్తే మార్చరి, మోడ్రన్ కిచెన్,మెకానికల్ లాండ్రి,కాంపౌండ్ వాల్,సీసీ రోడ్డు,పార్కింగ్ షెడ్,బయో మెడికల్ వెస్టేజి భవనం లాంటి నిర్మాణాలు పూర్తి అవుతాయని తెలిపారు.కేశం పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి అయితే నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే అదనపు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**బీఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి,మరే రాజకీయపార్టీ వారైనా**

# తప్పు చేస్తే భవిష్యత్తు చిప్పకూడే..

## పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
చట్టం ముందు అందరూ సమానమే.
పేరు కోసం,పదవి కోసం,డబ్బు కోసం ఏమైనా చేస్తాం, ఎంతకైనా తెగిదుస్తాం అని అధికారాన్ని దుర్వినియోగం చేస్తే, ఏదో ఓ రూపకంగా, ఎప్పుడో ఒకప్పుడు, అది మెడకు చుట్టుకోక తప్పదు.ముఖ్యంగా న్యాయస్థానాలు చూస్తూ కూర్చోవు.
తప్పు,అవినీతి, నిర్లక్ష్యం,అధికార దుర్వినియోగం చేసేవారికి మిగిలేది చిప్పకూడే అని న్యాయస్థానాలు తీర్పునిస్తాయి.
ఐఏఎస్,ఐపీఎస్, డాక్టర్లు,ఇంజనీర్లు, లాయర్లు,పాలకులు, నాయకులు అలాగే ఎలాంటి హోదా వారైనా సరే తప్పు చేస్తే తప్పనిసరిగా ఏదో ఒక రోజు అత్తారింటికి వెళ్లి చిప్పకూడు తినవలసిందేనని న్యాయస్థానాలు తమ తీర్పును వెలువరిస్తాయి.
అధికారం ఉంది కదాని,అధికార మదంతో,అడ్డగోలుగా ప్రవర్తిస్తే అధికారం కోల్పోయాక,చట్టం తన పని తాను చేసుకపోతదనే విషయాన్ని తప్పు చేసే అధికారులు, పాలకులు మర్చిపోవద్దని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ హెచ్చరిస్తున్నది.




మేము తప్పు చేయలేదు,అవినీతి చేయలేదు,అధికార దుర్వినియోగం చేయలేదని సొల్లు కబుర్లు చెప్పినంత మాత్రాన సరిపోదు. తప్పు చేయలేదని రుజువు చేసుకోవాలి. అప్పుడే న్యాయస్థానాలు అండగా నిలుస్తాయి.
కావున ఏ సంస్థలైన, వ్యవస్థలైన ప్రజల కోసం ఆవిర్భవించినవే. ప్రజలు ఉన్నారు కాబట్టే వచ్చాయి.




అందుచే సంస్థలలో, వ్యవస్థలలో పనిచేస్తున్న వారు ప్రజలను గౌరవిస్తూ, ప్రజల సమస్యలను, అవసరాలను, కష్టాలను,సవాళ్లను తీర్చేందుకే ఉన్నామనే విషయాన్ని మర్చిపోకుండ,ప్రజల కోసం నీతి, నిజాయితీలతో పనిచేయాలని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మీడియా ముఖంగా అన్ని రాజకీయ పార్టీల వారిని అధికారులను హెచ్చరిస్తున్నాడు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

**ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి -విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం**

విశాఖపట్టణం, జనవరి 07 ప్రజావినికిడి:
విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్



డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఉ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు.మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంఖుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్ట్‌లను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

# రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవు

**: జగదీశ్ రెడ్డి**

**కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్న జగదీశ్ రెడ్డి**

**కేటీఆర్‌పై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని వ్యాఖ్య**

**కేటీఆర్ తెలంగాణ, హైదరాబాద్ కోసమే పని చేశారన్న జగదీశ్ రెడ్డి**

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవని, తమ పార్టీ నేతపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు.



హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా తయారుచేసేందుకు, బ్రాండ్ ఇమేజ్ పెంచేందుకు కృషి చేశారన్నారు. ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో హైదరాబాద్‌ను ముందు నిలబెట్టేందుకు కేటీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. తమపై కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ మరింత బలపడుతుందన్నారు.కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. న్యాయస్థానం, చట్టాలపై తమకు నమ్మకం ఉందన్నారు. రేవంత్ రెడ్డి కుట్రలను ఛేదించుకొని కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ నేతలను బెదిరించాలని చూస్తే భయపడేది లేదన్నారు. తమ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంటపడతామన్నారు.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం...**
**ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం**
**బుద్ధ భవన్‌లోని బీ-బ్లాక్‌లో త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు**
**ఇప్పటికే హైడ్రాకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ గెజిట్**

హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని బుద్ధ భవన్ బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది. హైడ్రాకు విస్తృత అధికారాలను కల్పిస్తూ ఇప్పటికే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల




చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, ఇతర ఆస్తులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే, హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు వచ్చాయి. దీంతో జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించారు. చెరువులు, ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ జీహెచ్ఎంసీ చట్టంలో 374 బీ సెక్షన్‌ను చేర్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం · తెలుగు దినపత్రిక



# 'జననాయకుడు'ద్వారా సుపరిపాలన

## కుప్పంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
## జననాయకుడు పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
## ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు

కుప్పం,జనవరి 07 ప్రజావినికిడి: మోడల్ నియోజకవర్గంగా కుప్పాన్ని తీర్చిదిద్దుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అన్ని ప్రాంతాలతో సమానంగా.. అవసరమైతే మిన్నగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. కుప్పంలోని తెదేపా కార్యాలయంలో 'జననాయకుడు' పేరిట ఫిర్యాదుల స్వీకరణకు పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలు, ఫిర్యాదులు రిజిస్టర్ చేసేలా ఈ పోర్టల్‌లో ఏర్పాట్లు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఫిర్యాదుల స్వీకరణకు 'జననాయకుడు' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రజలతో పాటు తెదేపా నేతలు, కార్యకర్తలు తమ ఫిర్యాదులు, సమస్యలను నమోదు చేయవచ్చు. వాట్సప్ ద్వారా కూడా సమాచారం ఇవ్వొచ్చు. వాటిని పోర్టల్‌లో నమోదు చేసి విశ్లేషించి పరిష్కారం చూపుతాం. స్థానిక ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గం విషయంలో నాపై ప్రత్యేక బాధ్యత ఉంది. ఇక్కడి ప్రజలు వరుసగా 8 సార్లు గెలిపించారు. సీఎంగా ఉన్నందున అంచనాలు ఎక్కువగా ఉంటాయి. ఏ అర్జీ వచ్చినా నిర్దిష్ట సమయంలో పరిష్కార మార్గం చూపిస్తాం. ఇది వినూత్న ప్రయోగం' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణ కుప్పంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం ఐపీ తంబిగాని పల్లి, తంబి గానిపల్లి గ్రామంలో 41.22 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రాసెసింగ్ ప్లాంట్‌కు సీఎం



శంకుస్థాపన చేశారు. మదర్ డెయిరీ ఫ్రూట్ విజిటబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.105.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. 4800 మందికి ఉపాధి దిశగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఫ్రూట్ పల్ప్ (మామిడి, టమోటా) తయారీ ద్వారా 50 వేల మంది రైతులకు ప్రయోజనం పొందేలా చర్యలు చేపడుతున్నట్లు మదర్ డైరీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ జయ తీర్థ చారి.. సీఎంకు వివరించారు.అలాగే శాంతిపురం మండలం ఐపీ తంబి గానిపల్లి, తంబి గానిపల్లి గ్రామం వద్ద 40 ఎకరాలలో ఏసీఐఐసీ ద్వారా శ్రీజ ప్రొడ్యూసర్ కంపెనీ (పాల పొడి తయారీ)కి భూమిని కేటాయించారు. దాదాపు రూ.233 కోట్లతో 4000 మందికి ఉపాధి కల్పించే విధంగా ఈ ప్రాజెక్టను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే లక్ష మంది మహిళా రైతుల భాగస్వామ్యంగా ఉన్నారని ముఖ్యమంత్రికి సీఈఓ తిమ్మప్ప, ఛైర్మన్ శ్రీదేవి వివరించారు. ఒకే రోజు 200 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల క్యాటిల్ ఫీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కుప్పం మున్సిపాలిటీలో అర్బన్ ప్రాజెక్టుల నిర్వహణ, అధికారుల అతిథి గృహాల నిర్మాణం కోసం సమీకృత కాంప్లెక్స్‌లో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ రూమ్ (2 అంతస్తులు) నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డీకే పల్లి పార్కుల అభివృద్ధి, సుందరీకరణ, కుప్పం ఏరియా అభివృద్ధిలో రోడ్డు జంక్షన్లు, వీధి దీపాలను ప్రత్యేక గ్రాంట్లతో రూ.60.20 కోట్ల అంచనా వ్యయంతో కుప్పంలో ఏర్పాటు చేశారు. అలాగే రూ. 110.21 కోట్లతో కుప్పం నియోజకవర్గంలోని 451 డ్రైనేజీ వర్కులను, జీఎస్ హెచ్11- ఎస్‌డీపీ నిధుల ద్వారా చేపట్టిన పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు
# అవిశ్రాంతంగా శ్రామిస్తున్నాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ రివ్యూ





ప్రజావినికిడి,(హైదరాబాద్):

897 కోట్ల అంచనాలతో ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణం 11.53 లక్షల స్క్వేర్ ఫీట్లలో హాస్పిటల్ నిర్మాణం 90% పూర్తయిన నిర్మాణ పనులు

ధర్మశాల నిర్మాణం చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నించిన మంత్రి. సనత్ నగర్,ఎల్బీ నగర్ టిమ్స్ నిర్మాణాల్లో ధర్మశాల ఉన్నప్పుడు ఇక్కడ ఎందుకు నిర్మించడం లేదని అధికారులను నిలదీసిన మంత్రి

శాఖల మధ్య సమన్వయం లేకనే ఇబ్బందులన్న మంత్రి 35 డిపార్ట్మెంట్ సేవలు అందుబాటులోకి వస్తాయన్న అధికారులు ?24 ఆపరేషన్ థియేటర్స్ ఉన్నాయన్న మంత్రి కి వివరించిన అధికారులు

నిర్మాణం 90 % పూర్తయినా ధర్మశాల నిర్మాణం పట్ల ఎందుకు నిర్లక్ష్యం చేశారని సీరియస్ వాస్తు పేరిట గత ప్రభుత్వం మార్పులు చేర్పులు చేయడం వల్ల పనుల్లో ఆలస్యం జరిగిందని మంత్రికి తెలిపిన నిర్మాణ సంస్థ. నిర్మాణంలో శాఖల మధ్య సమన్వయం లేక పనులు ఆలస్యం అవడం బాధాకరం అన్న మంత్రి. ముఖ్యమంత్రి టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నారు.

వారు 2025 డిసెంబర్ నాటికి ఎట్టిపరిస్థితుల్లో సనత్ నగర్, ఎల్.బీ.నగర్, అల్వాల్ టిమ్స్ పూర్తి చేయాలనిలక్ష్యంగా పనిచేస్తున్నాం -మంత్రి..

ప్రస్తుతం టిమ్స్ ఆల్వాల్ పనులు త్వరలో పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తాం.

హాస్పిటల్ భూమికి ఇబ్బందిగా మారితే ఎనఓసీ ఇప్పించి పరిష్కరించా.

గత ప్రభుత్వం ఒక్కో పనికి ఒక్కో టెండర్ పిలిచి అంత గందరగోళం చేస్తే.. అన్నింటిని సరిదిద్దా.

మనం నిర్మిస్తుంది హాస్పిటల్.. జాగ్రత్తగా, నాణ్యంగా,వేగంగా పనులు చేయాలి.ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచనతో ముందుకు సాగాలని నిర్మాణ సంస్థకు సూచించిన మంత్రి.

గౌరవ ముఖ్యమంత్రితో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తాను.. ఇప్పటికైనా వేగంగా పనులు చేయాలని సూచించిన మంత్రి.

నాన్ ప్రాఫిట్ ఆర్గనైజషన్ లాగా.. పది మంది మెచ్చేలా హాస్పిటల్ ను నిర్మించండని.. సూచించిన మంత్రి.

మేజర్ ఓటీ, ఏమర్జెన్సీ, రెడీయల్ వార్డ్,ఆంకలాజీ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని ఆదేశించిన మంత్రి.

ఆపరేషన్ థియేటర్,ఇతర మెడికల్ వార్డ్స్ నిర్మాణంలో వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోండి. ఉస్మానియా హాస్పిటల్ క్లోజ్ అయ్యింది, గాంధీలో పెషేంట్లు ఎక్కువగా వస్తున్నారు, వందల అంబులెన్సులు క్యూ లో నిలబడాల్సిన పరిస్థితి ఉంది.ఈ 3 టిమ్స్, పంజగుట్ట నిమ్స్ పూర్తయే ప్రజలకి ఇబ్బంది లేకుండా ఉంటుంది.గౌరవ ముఖ్యమంత్రి టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నారు.

వారు 2025 డిసెంబర్ నాటికి ఎట్టిపరిస్థితుల్లో సనత్ నగర్,ఎల్.బీ.నగర్, అల్వాల్ టిమ్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. అల్వాల్ పనుల స్థితిగతులను ఆగష్టు 31 నాటికి పూర్తి చేసేలా పనులు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తాం.

మనం నిర్మిస్తుంది హాస్పిటల్.. జాగ్రత్తగా, నాణ్యంగా,వేగంగా పనులు చేయాలి.ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచనతో ముందుకు సాగాలని సూచించిన మంత్రి.ఇప్పటికి 90% పనులు పూర్తయ్యాయి.నాన్ ప్రాఫిట్ ఆర్గనైజషన్ లాగా.. పది మంది మెచ్చేలా హాస్పిటల్ ను నిర్మించండి.. కాంట్రాక్టు సంస్థకి సూచించిన మంత్రి.

మేజర్ ఓటీ, ఏమర్జెన్సీ, రెడీయల్ వార్డ్, ఆంకలాజీ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని ఆదేశించిన మంత్రి.ఆపరేషన్ థియేటర్,ఇతర మెడికల్ వార్డ్స్ నిర్మాణంలో వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోండి.ఆరోగ్యశ్రీ ని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం.

హాస్పిటల్స్ ని త్వరగా నిర్మిస్తే ప్రజలకు ప్రైవేట్ భారం తగ్గుతుంది. పనులను వేగవంతం చేయండి.

వైద్యఆరోగ్య శాఖ మంత్రి చర్చించి, అన్ని అంశాలను పరిష్కరిస్తాం.నిమ్స్ హాస్పిటల్ నిర్మాణంపై నిరంతరం సమీక్షలు చేస్తున్నా. సంవత్సరం పాలనలో 4 నెలలు ఎలక్షన్లకే పోయాయి అయినా పదేండ్ల విధ్వంసాన్ని సరిదిద్దుతున్నాం.

పేదవాళ్ల ప్రాణాలు నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ ఆశయం

మేం ఎల్ఓసీ, సీఎంఆర్ఎఫ్ ల క్రింద ప్రతిరోజు లక్షల రూపాయలు పేదలకి ఇచ్చి ప్రాణాలు నిలబెడుతున్నాం.

ఏడాది కాలంలో ఆరోగ్యశ్రీ కి 1600 కోట్లు ఇచ్చాం. ఆనాడు ముఖ్యమంత్రి గా ఉన్న స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చారు. అప్పటికి అమెరికాలో ఇంకా ఒబామా కేర్ కూడా ప్రారంభం కాలేదు. ?మా లక్ష్యం పేదవాళ్లకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టడమే. ?కేటీఆర్ విచారణ పై విలేకర్లు అడిగిన ప్రశ్నకు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని జవాబు ఇచ్చిన మంత్రి...

మేం ప్రజల కోసం పని చేస్తుంటే వాళ్ళు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

హాస్పిటల్ నిర్మాణ అంశాలు:వెయ్యి పడకలతో ఆల్వాల్ టిమ్స్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ నిర్మాణం.897 కోట్ల రూపాయలతో పనులు చేస్తున్న డి.ఈ.సీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ప్రాజెక్ట్స్(ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనిర్మాణ డిజైన్ రూపొందించిన ప్రముఖ ఆర్చిటెక్ట్ కంపెనీ అర్కోప్ కన్సల్టెంట్స్.

మొత్తం 1000 పడకలకు అనువుగా నిర్మాణం.

24 ఆపరేషన్ థియేటర్లు

మొదట 11.54 లక్షల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణంలో నిర్మాణం..రాష్ట్రపతి భవన్ సూచనల మేరకు రోడ్డు సైడ్ గ్రీన్మాట్ ఏర్పాటు.







## సంక్రాంతి రద్దీకి అనుగుణంగాబస్సులు

అమరావతి/,హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:: సంక్రాంతి పండగ దృష్ట్యా అదనపు బస్సులు నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలకు బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటించారు. జనవరి 8 నుంచి మొదలు 13 వరకూ ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153 బస్సులు, బెంగళూరు నుంచి 375, విజయవాడ నుంచి 300 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు చెప్పారు. తిరుగు ప్రయాణానికి ఈ నెల 16 నుంచి 20 వరకు 3,200 ప్రత్యేక బస్సులను నడపనున్నామని ఎండీ పేర్కొన్నారు. ప్రత్యేక బస్సుల్లో ఎలాంటి అదనపు ఛార్జీలుండవని, సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తామన్నారు. ఒకేసారి రెండు వైపులా టికెట్లు బుక్ (చేసుకుంటే టికెట్ ధరపై 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆర్టీసీ ఎండీ తెలిపారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేయాలని.. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## 2030 నాటికి 10 మిలియన్ల మందికి
# ఏఐ స్కిల్స్‌పై శిక్షణే లక్ష్యం

### సత్య నాదెళ్ల కీలక ప్రకటన: భారత్‌లో మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు



హైదరాబాద్,జనవరి 07 ప్రజావినికిడి:మైక్రోసాఫ్ట్ సంస్థ భారత్‌లో 3 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. క్లౌడ్ సేవలు, కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాలు, డేటా సెంటర్ల విస్తరణ వంటి రంగాల్లో ఈ పెట్టుబడిని వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ అందించడమే ఈ పెట్టుబడితో సంస్థ ముందుకు తీసుకెళ్లే మరో ముఖ్య లక్ష్యంగా ఆయన వెల్లడించారు.సత్య నాదెళ్ల మంగళవారం నాడు బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న ఆయన, సోమవారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐ రంగంలో భారత్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపాలన్న ప్రధాని మోదీ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు మైక్రోసాఫ్ట్ తమ స్థాయిలో తోడ్పాటును అందిస్తుందని నాదెళ్ల స్పష్టం చేశారు.భారత నైపుణ్యాలపై తన ప్రత్యేక అభిప్రాయాలను వ్యక్తం చేసిన సత్య నాదెళ్ల, భారతీయ నిపుణులు కొత్త నైపుణ్యాలను అభ్యసించడంలో ప్రథమ స్థానంలో ఉన్నారని కొనియాడారు. లింక్డిన్ గణాంకాల ప్రకారం, ఏఐ స్కిల్స్‌ను తమ ప్రొఫైల్‌లో జోడించుకున్న వారి సంఖ్య గ్లోబల్‌గా 71 శాతం పెరిగినప్పటికీ, భారత్‌లో ఈ వృద్ధి 122 శాతం ఉందని నాదెళ్ల పేర్కొన్నారు. 2025 నాటికి 2 మిలియన్ల మందిని ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దాలన్న 'అడ్వాంటేజ్ ఇండియా' కార్యక్రమ లక్ష్యాన్ని మైక్రోసాఫ్ట్ ముందుగానే పూర్తి చేయగలిగిందని తెలిపారు. ఇప్పుడు 2030 నాటికి 10 మిలియన్ల మందికి శిక్షణ ఇవ్వడం తదుపరి లక్ష్యమని ప్రకటించారు.భారత్‌లో 3 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులు పెట్టడం సంస్థకు గర్వకారణమని, ఈ పెట్టుబడి దేశంలో ఏఐ ఆవిష్కరణలకు మరింత ఊతం కల్పిస్తుందని సత్య నాదెళ్ల చెప్పారు. ఇది భారత్‌లో టెక్నాలజీ రంగ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఆస్కార్ 2025.. ఉత్తమ చిత్రాల కేటగిరిలో ఐదు సినిమాలివే...



ఆస్కార్ 2025 97వ అకాడమీ అవార్డ్స్ ఈవెంట్ ( ఆస్కార్ 2025)కు కేవలం రెండు నెలల సమయం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఈ ఏడాది ఆస్కార్‌లకు అర్హత సాధించిన 323 చలన చిత్రాల జాబితాను ప్రకటించింది. వీటిలో 207 సినిమాలు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ చిత్రం కేటగిరీలో అర్హత సాధించాయి. ఈ జాబితాలో ఐదు భారతీయ సినిమాలు అర్హత సాధించడం విశేషం.

**భారతీయ సినిమాల జాబితా :**

కంగువ (తమిళం)
ఆడుజీవితం (ది గోట్ లైఫ్)-హిందీ
సంతోష్ (హిందీ)
స్వతంత్ర్య వీర్ సావర్కర్ (హిందీ)
All We Imagine as Light( మలయాళం-హిందీ)
Girls will be Girls (హిందీ-ఇంగ్లీష్)

ఈ నామినేషన్లకు ఓటింగ్ రేపటి నుంచి షురూ కానుంది. ఈ ప్రక్రియ జనవరి 12 వరకు ముగియనుంది. అకాడమీ ఫైనల్ నామినేషన్స్‌ను జనవరి 17న ప్రకటించనుంది. 97వ ఆస్కార్ అవార్డ్ ఈవెంట్-2025 మార్చి 2నలోని డాల్బీ థియేటర్‌లో జరుగనుంది. మరి ఈ జాబితా నుంచి ఏ సినిమా అయినా ఫైనల్ నామినేషన్‌లో చోటు సంపాదించుకుంటుందా..? అని భారతీయ సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పెద్ద హీరో... చిన్న విలన్...

### మరో రిస్క్ చేస్తున్న సూర్య!




సూర్య కథానాయకుడిగా ఇటీవలే 'కంగువా' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టైటిల్ తోను... సూర్య లుక్ తోను అందరిలో ఆసక్తిని పెంచుతూ వచ్చిన ఈ సినిమా, ప్రేక్షకులను ఎంతమాత్రం మెప్పించలేకపోయింది. వినోదప్రధానమైన అంశాలకు దూరంగా వెళ్లిన ఈ సినిమా, నిర్మాతలకు భారీ నష్టాలను తెచ్చిపెట్టింది. అయితే సూర్య మాత్రం ఈ విషయాన్ని లైట్ తీసుకున్నాడు. ఆ తరువాత ప్రాజెక్టును చేసుకుంటూ వెళుతున్నాడు.'కంగువా' సినిమా రిజల్ట్ తరువాత సూర్య, తన నెక్ట్స్ ప్రాజెక్టు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం ఖాయమనే ఒక టాక్ వచ్చింది. అయితే సూర్య ఈ ప్రాజెక్టు విషయంలో కూడా చాలా రిస్క్ తీసుకుంటూ ఉండటం ఆశ్చర్యం. సూర్య తాజా చిత్రం ప్రస్తుతం షూటింగు దశలో ఉంది. రెండో షెడ్యూల్ కి సంబంధించిన చిత్రీకరణకిగాను, చెన్నై లో ప్రత్యేకమైన సెట్లు వేస్తున్నారు. ఈ నెలంతా ఇక్కడే షూటింగు జరుగుతుందని అంటున్నారు.సాధారణంగా 'కంగువా' ఫ్లాప్ తరువాత పెద్ద డైరెక్టర్ తో సెట్స్ పైకి వెళ్లాలనే ఏ హీరో అయినా అనుకుంటాడు. కానీ ఇంతవరకూ స్టార్స్ తో సినిమా చేయని ఆర్ జె బాలాజీ దర్శకత్వంలో సూర్య ముందుకు వెళ్లడం విశేషం. ఇక ఈ సినిమాలో విలన్ గా చేస్తున్నది కూడా ఆర్ జె బాలాజీనే. అతను నటుడు కూడా అనే విషయం తెలిసిందే. హీరో - విలన్ ఇద్దరూ లాయర్లు కావడం మరో విశేషం. మరి ఈ సినిమాతో అభిమానులు ఆశించే హిట్ ను సూర్య ఎంతవరకూ ఇస్తాడనేది చూడాలి.

## థాయ్‌లాండ్‌కు పయనమైన రజనీకాంత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. కాగా మంగళవారం తలైవా థాయ్‌లాండ్‌కు పయనమయ్యాడు. ఈ సందర్భంగా చెన్నై ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు తలైవా. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని చెప్పాడు. అంతేకాదు నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13న మొదలు కానుందని.. ఈ షెడ్యూల్ జనవరి 28 వరకు కొనసాగుతుందన్నాడు. ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలోఅమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించినట్టు వార్తలు వచ్చాయని తెలిసిందే. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## బాలయ్యకు కలిసొస్తున్న హీరోయిన్..!



నందమూరి బాలకృష్ణ తో ప్రస్తుతం 3 సినిమాలు నటించి తన క్రేజ్ చాటేలా చేస్తుంది ప్రగ్యా జైశ్వాల్. బాలయ్యతో అఖండ సినిమాలో నటించిన అమ్మడు ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆఫర్లు పెద్దగా రాబట్టలేదు కానీ మర్చిపోకుండా చేసుకుంది. ఐతే అఖండ సీక్వల్ లో మళ్లీ ప్రగ్యానే కథానాయికగా ఎంపిక చేశారు. క్రేజీ సీక్వల్ లో నటించడం పట్ల చాలా సంతోషంగా ఉంది ప్రగ్యా జైశ్వాల్. ఐతే అఖండ, అఖండ 2నే కాదు సంక్రాంతికి వస్తున్న డాకు మహారాజ్ సినిమాలో కూడా ప్రగ్యా నటించింది. డాకు మహారాజ్ లో ప్రగ్యా జైశ్వాల్ నిజంగానే ఆడియన్స్ కు సర్ ప్రైజ్ ఇచ్చింది. సినిమాలో శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వై రౌతెలా ఉన్నారని తెలుసు కానీ ప్రగ్యా జైశ్వాల్ కూడా ఉందని ఎవరు ఊహించలేదు. ట్రైలర్ లో ప్రగ్యా ని చూసి ప్రేక్షకులు సర్ ప్రైజ్ అయ్యారు. ఐతే బాలయ్య సినిమాకు ఆమె లక్కీగా మారుతుందని చెప్పొచ్చు. అఖండ లో కలిసి నటించడం వల్ల అది సూపర్ హిట్ అయ్యింది. ఇక ఇప్పుడు రాబోతున్న డాకు మహారాజ్ కూడా బజ్ చూస్తుంటే పక్కా హిట్ అనేలా ఉంది. ఐతే డాకు మహారాజ్ లో తన సెలక్షన్ అంతా డైరెక్టర్ బాబీ చేతుల్లోనే ఉందని అన్నది ప్రగ్యా జైశ్వాల్. సినిమాలో నటించడం కోసం తనకు కాల్ వస్తే చాలా సర్ ప్రైజ్ గా ఫీలయ్యా అన్నది ప్రగ్యా జైశ్వాల్. ఐతే డాకు మహారాజ్ హిట్ పడితే ఎలాగు అఖండ 2 మీద భారీ హైప్ ఉంది కాబట్టి అది ఎలా ఉన్నా సక్సెస్ అందుకునే ఛాన్స్ ఉంటుంది. బాలకృష్ణ, ప్రగ్యా జైశ్వాల్ హిట్ పెయిర్ గా సూపర్ క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఐతే బాలయ్య సినిమాలు తప్ప ప్రగ్యాకి మిగతా ఆఫర్లు రావట్లేదు.బాలకృష్ణకు మాత్రం ఆమె పర్ఫెక్ట్ జోడీ అనిపిస్తుంది. కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్నా ప్రగ్యా జైశ్వాల్ తనకు వచ్చిన అవకాశాలను చేస్తూ వస్తుంది. ఐతే ఆమె బాలయ్య సినిమాల్లో ఆఫర్ రావడం సంతోషాన్ని వ్యక్త పరుస్తుంది. డాకు మహారాజ్ హిట్ పడితే ప్రగ్యాకి వేరే సినిమాల ఆఫర్లు కూడా రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఏది ఏమైనా ప్రగ్యా ని మన డైరెక్టర్స్ సరిగా వాడుకోవట్లేదు అన్నది ఇన్నర్ టాక్. మరి అమ్మడి ఫేట్ రాబోయే సినిమాతో అయినా మారుతుందేమో చూడాలి.




## గేమ్ ఛేంజర్ నుంచి మరో సాంగ్ రిలీజ్

మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ గేమ్ ఛేంజర్ మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా వస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. దిగ్గజ దర్శకుడు శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకున్నాయి. అయితే తాజాగా ఈ మూవీ నుంచి మెలోడి సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. "అలికి పూసిన అరుగు మీద కలికి సుందరినై కూసుంటే పలకరించవేంది ఓ దొర. చిలక ముక్కు చిన్ని నా దొరా". అంటూ ఈ మెలోడి ఉండగా.. రామ్ చరణ్ అంజలిపై ఈ పాటను చిత్రీకరించినట్లు తెలుస్తుంది. ఈ పాటకు కాసర్ల శ్యామ్ లిరిక్స్ అందించగా.. థమన్, ఎస్ రోషిని జేకెవీ కలిసి పాడారు. థమన్ సంగీతం అందించాడు. ఇప్పటికే జరగండి.. జరగండి, ధోప్, రా మచ్చా సాంగ్‌లతో దూసుకుపోతున్న ఈ చిత్రంకి మెలోడి జత కావడంతో సూపర్ హిట్ కాయం అంటున్నారు అభిమానులు.

## మెగా బాస్ కే గురిపెట్టిన అంజలి



తెలుగు హీరోయిన్ అంజలి కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. తమిళ్ తో పాటు తెలుగు చిత్రాల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. స్టార్ హీరోల సరసన సెకెండ్ లీడ్ ఉందంటే? అది సీతమ్మదే అనిపిస్తుంది. ఇప్పటికే విక్టరీ వెంకటేష్ సరసన రెండు సినిమాల్లో నటించంది. అలాగే మాస్ రాజా రవితేజ, నటసింహ బాలకృష్ణ కి జోడీగా నటించింది. ఇవన్నీ అంజలికి కెరీర్ కి దోహద పడిన చిత్రాల్లే. తనదైన ఛరిష్మాతో ప్రత్యేకమై ఇమేజ్ ని సొంతం చేసుకుంది. ఇక %-%గేమ్ ఛేంజర్%-% సినిమాతో పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెడుతుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరెకక్కుతోన్న చిత్రం లో అంజలి కీలక పాత్ర పోషిస్తుంది. మరి హీరో రామ్ చరణ్ తో సన్నివేశాలు ఉన్నాయా? లేదా? అన్నది తెలియదు గానీ శంకర్ సినిమా ఛాన్స్ అందుకుని పాన్ ఇండియాలో ఫేమస్ అవుతుంది. ఓ తెలుగు నటి శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకోవడం అన్నది గొప్ప విషయమే. ఇందుకు ఓ ప్రత్యేక కారణం కూడా ఉంది. అంజలి మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ కూడా తీసుకుంది. ఈ సినిమాకు ఆ విలువిద్య తెలిసిన నటి అయితే బాగుంటుందని శంకర్ ఆమెని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో అంజలి చురుకుగా పాల్గొంటుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని సైతం ఓ ఛాన్స్ ఇవ్వమని అడుగుతానని అంజలి తెలిపింది. %-%పవన్ కళ్యాణ్ గారితో నటించాను. అల్లు అర్జున్ గారితో కలిసి పనిచేసాను. రామ్ చరణ్ గారితో పనిచేసాను. కానీ వీళ్లందరికీ బాస్ అయిన మెగాస్టార్ చిరంజీవి గారితో మాత్రం నటించ లేకపోయాను అంది. ఆయన్ని కలిసినప్పుడు కచ్చితంగా ఓ ఛాన్స్ అడుగుతానని అంది. గేమ్ ఛేంజర్ చూసి చిరంజీవి తన పనితనాన్ని మెచ్చుకున్నట్లు పేర్కొంది. అంజలి చిరంజీవిని ఛాన్స్ అడిగితే ఆయన కాదంటారా? చిరు నటించే తదుపరి చిత్రంలోనే అవకాశం కల్పిస్తారు. పైగా తెలుగు నటి కాబట్టి నో చెప్పే అవకాశమే ఉండదు.



## శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడిన బాలుడు శ్రీతేజ్‌ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పరామర్శించారు. సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌కు చేరుకున్న బన్ని.. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అల్లు అర్జున్‌తోపాటు తెలంగాణ ఎఫ్‌డీసీ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూడా ఉన్నారు. కాగా, అల్లు అర్జున్ హాస్పిటల్ రావడంతో కిమ్స్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613